మహాత్మా.. కాంగ్రెస్ పాలకులకు సద్బుద్ధిని ప్రసాదించు!

- హామీలను అమలు చేయాలని మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకుల వినతులు
- పలుచోట్ల నిరసనలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 : అంసెబ్లీ ఎన్నికల్లో బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ...420 రోజులైనా హామీలను అమలు చేయడంలేదని కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులోని మహాత్మగాంధీ విగ్రహానికి కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, రోజాదేవి, బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించిన కాంగ్రెస్ నేతలు అధికారంలోకి రాగానే హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుందని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు, రైతులకు రైతు భరోసా పెంపు, రుణాల మాఫీ, కూలీలకు ఆత్మీయ భరోసా, మహిళలకు సాయమంటూ ఎన్నో హామీలను ఇచ్చి నేటికీ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం. కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, జనగాం సురేశ్‌రెడ్డి, రాజేష్‌రాయ్, గోపి, సాయిశ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, శ్రీరామ్మూర్తి, సాంబశివరావు, తులసిరెడ్డి, జీఎల్ఎన్ రెడ్డి, కచిన్, భవాని, భారతి, రమాదేవి, జాన్‌బీ, కృష్ణకుమారి, పద్మారెడ్డి, పద్మావతి, అనూరాధ, సుకన్య, బేగం తదితరులు ఉన్నారు.


గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు

ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్..

ఎన్నికల్లో అలవిగాని హామీలిచ్చిన కాంగ్రెస్ నాయకులు... అధికారంలోకి రాగానే ఆ హామీలను అమలుచేయకుండా ప్రజలను మోసగిస్తున్నారని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులోని మహాత్మ గాంధీ విగ్రహానికి ఆయన వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులవుతున్నా... నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, సంక్షేప పథకాలలో అర్హులను తగ్గించడానికి చూస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించాలని మహాత్ముడిని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు వెంకటేశ్‌చౌదరి, అనితాశ్రీపాల్, అరుణశేట్టి, మల్లేశ్, సంతోష్, రవీందర్‌రెడ్డి, జశ్వంత్, అశోక్, కృష్ణయ్య, నాగేశ్వర్‌రావు, జాన్‌మెజేస్, దినేష్‌నాయుడు, భాస్కర్‌నాయి, భాస్కర్‌రావు, రమణ, అనిల్, సావిత్రి, భవాని, పద్మ తదితరులు ఉన్నారు.

రేవంత్ సర్కారుకు సద్బుద్ధి ప్రసాదించు : కార్పొరేటర్ రోజాదేవి

మియాపూర్ : సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 420 రోజులైనా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం వివేకానందనగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సహా పార్టీ నాయకులతో కలిసి కార్పొరేటర్ గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రోజాదేవి మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి వాటి అమలును పూర్తిగా విస్మరించిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య, పెద్ద భాస్కర్‌రావు, సతీష్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు బీఎస్ఎన్ కిరణ్‌యాదవ్, రోజా కలిదిండి, శ్రీనివాస్‌రావు, శ్రీధర్,చిన్న, రమేశ్, సంతోష్, నర్సింగరావు,జహంగీర్, సురేశ్‌గౌడ్, నర్సింగ్, రాజు, ముజీబ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో..

బీఆర్ఎస్ ఆల్విన్ కాలనీ డివిజన్ నాయకుడు ఎర్రబెల్లి సతీశ్‌రావు ఆధ్వర్యంలో గురువారం పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాములుగౌడ్, సాయిగౌడ్, సుబ్బరాజు, బాపూజీ రాజు, హరి, రమేశ్‌సాగర్ , కర్ణాటక రాజు, మనీశఖ, మునీర్, రాజు, అనీల్, రమేశ్, శ్రీనివాస్, సాయి, రాంరాజ్, సంతోష్, ఆకాశ్, రాజు పాల్గొన్నారు.

బాలానగర్‌లో...

బాలానగర్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు ఆ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు గురువారం హామీలు అమలు చేయాలని సీఎం రేవంత్ సర్కారుకు సద్బుద్ధిని ప్రసాదించాలని జాతిపిత మహాత్మాగాంధీకి వినతిపత్రం అందజేశారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఫతేనగర్ జింకలవాడలోని గాంధీ విగ్రహం వద్ద కార్పొరేటర్లు నివాళులర్పించారు. స్థానిక కార్పొరేటర్లు పండాల సతీశ్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి, ముద్దం నర్సింహయాదవ్ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంచి బిక్షపతి, సాగర్, రాము ముదిరాజ్, రాజ్‌కుమార్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీ కాలనీ : మొదటిరోడ్డులోని మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, మాధవరం రోజాదేవి, బీఆర్ఎస్ నాయకులు

మాదాపూర్ : గాంధీ చిత్రపటం వద్ద నినదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు


దుండిగల్ : నిజాంపేట్ రాజీవ్‌గృహకల్పలోని గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాదాపూర్‌లో..

మాదాపూర్ : మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మాదాపూర్ లోని పలు కాలనీల్లో బీఆర్ఎస్ డివిజన్ గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పార్టీ నాయకులతో కలిసి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హమీలు అమలు జరిగేలా చూడాలని గాంధీ చిత్ర పటానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు బాబు మియా, గౌస్, ఆర్విన్, నరసింహ, నారాయణరెడ్డి, రాజు, రమేశ్‌రెడ్డి, కిషన్, బాలగోపాల్, వసంత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో..

దుండిగల్ : ఎన్నికల్లో బూటకపు హామీలను ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి సద్బుద్ధిని ప్రసాదించాలని బీఆర్ఎస్ నేతలు మహాత్మా గాంధీని వేడుకున్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసేలా పాలకులకు సద్బుద్ధిని ప్రసాదించు మహాత్మా.. అంటూ గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో ఉన్న మహాత్ముడి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాఘవేంద్రరావు,మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతీసతీశ్, నాయకులు మంజునాథ్, కమార్‌రెడ్డి, ముత్యాలు, భిక్షపతి, జస్వంత్, మధుసూదన్, వెంకటేశ్, అజయ్‌చౌదరి, నర్మద, స్వర్ణకుమారి, సుకన్య, ఆనంద్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


మియాపూర్ : మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు


బాలానగర్ : జింకలవాడలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు అందజేస్తున్న కార్పొరేటర్లు సతీశ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, నర్సింహయాదవ్

పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్

జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ తీరును ప్రశ్నించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 : జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశానికి హాజరై... కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రశ్నించి, నిరసించిన కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్పొరేటర్లను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీషాబాబురావు, జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి, ముద్దం నర్సింహాయాదవ్, పండాల సతీశ్ గౌడ్, సబీహాబేగం, మహేశ్వరిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రశ్నించిన తమను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పేదలకు ఎలాంటి షరతులు లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న అధికార పార్టీ తీరును ప్రజలంతా గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వారికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవెర్చే వరకు పోరాటాలు ఆపేదిలేదన్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. అక్రమ అరెస్టులా..?

రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు

బాలానగర్, జనవరి 30: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, పండాల సతీశ్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి అధికార పక్షాన్ని ప్రశ్నించారు. దాంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లను పోలీసులు అరెస్ట్ చేసి రాంగోపాల్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కార్పొరేటర్లను కలిసి సంఘీభావం ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమను ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసినా భయపడేది లేదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్ట్‌లు చేయించడం సబబు కాదన్నారు.

మహిళా కార్పొరేటర్‌ను బయటకు పంపిన పోలీసులు

మియాపూర్ : బల్దియా కౌన్సిల్ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు చేపట్టిన ఆందోళనలో వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు కార్పొరేటర్ రోజాదేవిని బలవంతంగా బయటకు పంపించివేశారు.

ఘనంగా ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు వస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్,జనవరి 30 : జీడిమెట్ల డివిజన్ హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీ శ్రీ ముత్యాలమ్మ ఆలయ నాలుగో వార్షికోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ టి.రాజేశ్వర్, కోశాధికారి డి.బాల్‌రాజ్‌తో పాటు రాజు, లింగం, రమేశ్ దంపతులు, కాలనీ అధ్యక్షుడు కుంట సిద్ధిరాములు, నగేశ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లేశం, రాములు, భాస్కర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీలో రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ శ్రీనుబాబు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 : రోడ్డు నిబంధనలపై అవగాహన పెంచుకుని, రోడ్డు ప్రమాదాలను నివారణకు సహకరించాలని కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీనుబాబు ప్రజలకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం కేపీహెచ్‌బీ కాలనీ నెక్సెస్ మాల్ చౌరస్తాలో తెలంగాణ సాంస్కృతిక వారధి కళా బృందంతో కలిసి రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనాలను నడిపేటప్పుడు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, బైక్‌పై వెళ్లేవారు హెల్మెట్, కారులో వెళ్లేవారు సీటుబెల్ట్‌ను పెట్టుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది, కళాకారులు ఉన్నారు.

చెత్త కుప్పలను శుభ్రం చేస్తుండగా పేలుడు

పారిశుధ్య కార్మికురాలి బొటనవేలు ఛిద్రం

బాలానగర్, జనవరి 30: చెత్త కుప్పలను శుభ్రం చేస్తున్న క్రమంలో పేలుడు సంభవించి పారిశుధ్య కార్మికురాలి బొటనవేలు ఛిద్రమైంది. ఈ ఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం....కుత్బుల్లాపూర్ సర్కిల్, రంగారెడ్డినగర్‌లో గురువారం ఎల్లమ్మ అనే పారిశుధ్య కార్మికురాలు రోజు మాదిరిగానే చెత్తకుప్పలను శుభ్రం చేస్తుంది. మధ్యాహ్నం వ్యర్థాలను ఊడ్చి చెత్తను డస్ట్ బిన్‌లోకి ఎత్తే క్రమంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఎల్లమ్మ బొటనవేలు ఛిద్రమైంది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్సం దవాఖానకు తరలించారు. ఘటన జరిగిన ప్రాంతంలోకి పేలుడు పదార్థం ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

అల్లాపూర్, జనవరి 30 : సీసీ కెమెరాలతో నేరాలను అరికట్టవచ్చని అల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ సామల వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం గాయత్రీనగర్ హరిహర దేవస్థానంలో కమిటీ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. ఒక కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. నేరాలు అదుపునకు సీసీకెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రధానంగా పాఠశాలలు, ఆసుపత్రులు, వ్యాపార సముదాయాలు, జన సంచారం ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెసరి సంజీవరెడ్డి, పి.శ్రీనివాస్‌రావు, నాయకులు కృష్ణారావు, కె.శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవాలు

ఆర్టీసీ డ్రైవర్‌కు అవార్డు అందజేస్తున్న ఏసీపీ వెంకటయ్య, ట్రాఫిక్ సీఐ

బాలానగర్, జనవరి 30 : కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ముగి శాయి. గురువారం కూకట్‌పల్లి డిపో మేనేజర్ డి.హరి ఆధ్వర్యంలో నిర్వ హించిన రోడ్డుభద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమానికి కూకట్‌పల్లి ఏసీపీ వెంకటయ్య, ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా బస్సులు నడిపిన పలువురు డ్రైవర్లకు అవార్డులు అందజేశారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు.

గాంధీకి ఘన నివాళి

జీడిమెట్ల : గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్మిక నాయకుడు చింతల నాగరాజు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

బాలానగర్, జనవరి 30 : బాలానగర్ పీఎస్ పరిధిలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యమైంది. సీఐ నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం... ఖేతాన్ ఫ్యాన్ కంపెనీ సమీపంలోని నాలా వద్ద గుర్తుతెలియని యువకుడు మృతి చెంది ఉన్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, సీఐ నర్సింహరాజు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి ముఖంపై, తలపై గాయాలున్నాయి. ఎక్కడో హత్య చేసి ఇక్కడ పడేసినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. యువకుడి వయసు సుమారు 30 ఏండ్లు ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు బాలానగర్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తా..

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

క్యాంప్ ఆఫీస్‌లో అల్లాపూర్ ముస్లిం నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 : అల్లాపూర్ డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్‌పల్లి క్యాంప్ ఆఫీస్‌లో అల్లాపూర్ డివిజన్ ముస్లిం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అల్లాపూర్ ముస్లిం శ్మశానవాటికల్లో సమస్యలను పరిష్కరిస్తానన్నారు. శనివారం అధికారులతో కలిసి శ్మశానవాటికలను పరిశీలిస్తానని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్, మైనార్టీ నాయకులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : ఎమ్మెల్యే

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం క్యాంప్ ఆఫీస్‌లో నియోజకవర్గానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్

దుండిగల్, జనవరి 30 : భవన నిర్మాణ కార్మికుల మొదటి మహాసభ గురువారం షాపూర్‌నగర్‌లోని పొట్లూరి నాగేశ్వర్‌రావు భవన్‌లో జరిగింది. సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఏఐటీయూసీ, సీపీఐ నాయకుల పోరాటాలతోనే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులకు బీమా పథకాలు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్డును బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో భవన నిర్మాణ కార్మికులను వేలిముద్రలు లేకుండానే గుర్తింపు కార్డులు ఇచ్చేవారని కానీ నేడు వేలిముద్రలు తప్పనిసరంటూ నిబంధన పెట్టడం వల్ల అనేక మంది కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అటు పనులు చేయకుండా ఇటు కార్డులు పొందకుండా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వేలిముద్రల నిబంధనను తొలగించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఉమా మహేశ్, అధ్యక్షుడిగా హరినాథ్, కార్యదర్శిగా సాయిలు, ఉపాధ్యక్షుడిగా బాలాజీ సాయం, కార్యదర్శిగా ఓ.రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తొరియా, కోశాధికారిగా ఆగంరెడ్డి తదితరులు ఎన్నికయ్యారు.

ప్రశాంతంగా హౌసింగ్‌బోర్డు స్థలాల వేలం

- 7 ప్లాట్లకుగాను.. 3 అమ్మకం
- ప్రభుత్వ ఖజానాకు రూ.4.83 కోట్ల ఆదాయం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30: రాష్ట్ర హౌసింగ్ బోర్డు నార్త్ డివిజన్ పరిధిలోని ఖాళీ స్థలాల విక్రయానికి నిర్వహించిన వేలంపాటలో 3 ప్లాట్లు అమ్ముడుపోయినట్లు ఈఈ అంకమరావు తెలిపారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులో నిర్వహించిన వేలంపాటను నార్త్ డివిజన్ ఈఈ అంకమరావు, ఎస్టేట్ ఆఫీసర్ విమల,ఏఈవో సృజన, పీఆర్‌వో వాసు ప్రారంభించారు. హౌసింగ్ బోర్డు నార్త్ డివిజన్ పరిధిలోని గచ్చిబౌలిలో 2, బాలాజీనగర్‌లో 2, భరత్‌నగర్ కాలనీలో 2, కేపీహెచ్‌బీ కాలనీలో 1 ప్లాట్లను వేలానికి పెట్టారు. నిబంధనల ప్రకారం... రూ. లక్ష డీడీతో వేలంలో పాల్గొనడానికి అవకాశం కల్పించగా.. 10 మంది మాత్రమే పాల్గొన్నారు. చివరకు కేవలం 3 ప్లాట్లను మాత్రమే కొనుగోలు చేయగా.. 4 ప్లాట్ల కొనుగోలుకు ఎవరూ ముందుకు రాలేదు.

గచ్చిబౌలిలో గజం ధర రూ. 1.90 లక్షలు

హౌసింగ్‌బోర్డు నార్త్ డివిజన్ పరిధిలోని గచ్చిబౌలిలోని 95.62 గజాల స్థలానికి వేలం నిర్వహించగా గజం ధర రూ.1.90 లక్షలతో స్థలాన్ని కొనుగోలు చేశారు. అలాగే బాలాజీనగర్‌లోని 87.98 గజాల స్థలాన్ని గజం రూ. 1.85 లక్షలతో.. బాలాజీనగర్‌లోని 92.36 గజాల స్థలాన్ని.. గజం రూ. 1.75 లక్షలతో వేలంపాటలో పలువురు దక్కించుకున్నారు. కాగా... కేపీహెబీ కాలనీ 1,2వ ఫేజ్‌లోని 44.44 గజాలు, భరత్‌నగర్ కాలనీలోని 55.25 గజాలు, 944.44 గజాలు, గచ్చిబౌలిలోని 96 గజాల స్థలాన్ని కొనుగోలు చేయడానికి ఎవరు ఆసక్తి చూపలేదు. ఈ వేలంపాటలో 261.79 గజాల స్థలాన్ని విక్రయించగా... రూ. 4,83,93,948 ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరింది.

కోర్టు తీర్పు సోమవారానికి వాయిదా..

రాష్ట్ర హౌసింగ్‌బోర్డు వెస్టన్ డివిజన్ పరిధిలో 24 ప్లాట్లను విక్రయించేందుకు నిర్వహించిన వేలంపాటపై కేపీహెచ్‌బీ కాలనీ– 15 ఫేజ్ అసోసియేషన్ సభ్యులు కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.. జనవరి 24 వరకు వాయిదా వేసిన కోర్డు వేలం ప్రక్రియను మాత్రమే పూర్తిచేయాలని, ఆ ప్లాట్లను కోర్టు తీర్పు వచ్చేవరకు రిజర్వ్‌లో పెట్టాలని ఆదేశించింది. ఈ అంశంపై గురువారం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్, అసోసియేషన్ సభ్యుల తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు. విచారణ పూర్తి కాకపోవడంతో కోర్టు తీర్పును సోమవారానికి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు.

దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశ్వర్‌నాయక్

వెంకటేశ్వర్‌నాయక్‌ను అభినందిస్తున్న సత్యనారాయణరావు

దుండిగల్,జనవరి 30 : దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ ఆకస్మింగా బదిలీ అయ్యారు. డిప్యూటేషన్‌పై ఇక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న కే.సత్యనారాయణరావును జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో భూదాన్‌పోచంపల్లి కమిషనర్‌గా పనిచేస్తున్న ఎ